keratam.in www.digital.keratam.in

# కెరటం

డిజిటల్ విప్లవం

గురువారం 23, ఫిబ్రవరి 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ



## నిర్దేశిత లక్ష్యాలు సాధించాలి

### కలెక్టర్ వీపీ.గౌతమ్

(ఖమ్మం-కెరటం న్యూస్) :

నిర్దేశిత లక్ష్యాలు సాధించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం పాత కలెక్టరేట్ లో ఏర్పాటు చేయనున్న ప్రభుత్వ మెడికల్ కళాశాలలోని సమావేశ మందిరంలో వైద్యాధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. విభాగాల వారిగా సాధించిన ప్రగతిని కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లక్ష్యాలకు అనుగుణంగా కార్యాచరణ చేయాలని తెలిపారు. కంటి విభాగంలో జనవరిలో 81 మేజర్, 65 మైనర్, 77 ఆరోగ్యశ్రీ శస్త్ర చికిత్సలు చేశారని, నెలకు కనీసం 300 శస్త్ర చికిత్సలు చేయాలని అన్నారు. కంటి వెలుగు కార్యక్రమంలో మిగతా 2లో..

## కేంద్ర విధానాలపై ప్రజాగర్జన

- బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్త జాతాలు
- మార్చి 17న హన్మకొండలో ప్రారంభం
- మూడు బృందాలుగా కొనసాగనున్న యాత్రలు
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని, కార్యదర్శివర్గ సభ్యులు వీరయ్య, జాన్ వెస్లీల సారథ్యం
- ఖమ్మంలో ఉమ్మడి వరంగల్, నల్లగొండ, రంగారెడ్డి, ఖమ్మం జిల్లాల పార్టీ సమావేశంలో వివరాలు వెల్లడించిన తమ్మినేని వీరభద్రం



(ఖమ్మం-కెరటం న్యూస్):

కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీపీఐ (ఎం) జాతీయ కమిటీ పిలుపుమేరకు మార్చి 17వ తేదీ నుంచి ప్రజా గర్జన యాత్రలు ప్రారంభిస్తున్నట్లు పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు. మూడు బృందాలుగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రారంభమయ్యే ఈ యాత్రలకు తనతోపాటు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వీరయ్య, జాన్ వెస్లీ సారథ్యం వహిస్తారని వివరించారు. కార్పొరేట్ తొత్తుగా మారిన బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ యాత్ర కొనసాగుతుందని స్పష్టం చేశారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అధ్యక్షతన ఖమ్మంలోని మిగతా 2లో..

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

### కలెక్టర్ వీపీ.గౌతమ్



(ఖమ్మం-కెరటం న్యూస్) :

ప్రభుత్వం చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం పంపింగ్ వెల్ రోడ్, కాళోజీ నారాయణ రావు పార్కులోని బస్తీ దవాఖానలో ఏర్పాటుచేసిన కంటి మిగతా 2లో..



## ముగ్ధ మనోహారం..




ఖమ్మంలో మరో అతిపెద్ద వస్త్ర ప్రపంచం

- ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ శశి వంగపల్లికి చెందిన 'ముగ్ధ' షాపింగ్ మాల్ ప్రారంభం నేడే
- ప్రముఖ సినీ నటి హనీరోజ్ ముఖ్య అతిథిగా హాజరు
- దేవాలయాన్ని పోలిన షోరూం నిర్మాణం
- అతివలు మెచ్చేలా ప్రత్యేక పట్టు చీరల ప్రపంచం..
- నాలుగు రాష్ట్రాల్లో 24 బ్రాంచీలతో విరాజిల్లుతున్న పట్టుచీరల వస్త్ర ప్రపంచం

6, 7 పేజీల్లో..

# కేంద్ర విధానాలపై ప్రజాగర్జన

(మొదటిపేజీ తరువాయి..)

సుందరయ్య భవనంలో బుధవారం ఏర్పాటుచేసిన పార్టీ ఉమ్మడి వరంగల్, నల్లగొండ, రంగారెడ్డి, ఖమ్మం జిల్లాల ముఖ్య నేతల సమావేశంలో తమ్మినేని మాట్లాడారు. మార్చి 17న పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం సారథ్యంలో హనుమకొండలో ప్రారంభమయ్యే యాత్రను జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రారంభిస్తారని చెప్పారు. ఆదిలాబాద్ నుంచి ప్రారంభమయ్యే యాత్రకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్. వీరయ్య, నాగర్ కర్నూల్ నుంచి ప్రారంభమయ్యే యాత్రకు జాన్ వెస్లీ సారథ్యం వహిస్తారని వివరించారు. మూడు బృందాలుగా నిర్వహించే యాత్రలు మార్చి 30వ తేదీ నాటికి హైదరాబాదులోని తుర్కయంజాల్ ప్రాంతానికి చేరుకుంటాయని తెలిపారు. బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడమే యాత్రల ప్రధాన ఉద్దేశంగా చెప్పారు. బిజెపి పాలనలో దేశ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైంది అన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, ప్రజలపై విపరీతంగా పన్నుల భారం వేస్తూ.. కార్పొరేట్లకు తొత్తుగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ ఏటేటా దిగజారుతుందని అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ స్పష్టం చేసిందని తెలిపారు. తొమ్మిది శాతంగా ఉన్న ఆర్థిక పురోభివృద్ధి క్రమేణా 7. 4% నుంచి ప్రస్తుతం 6. 8 శాతానికి దిగజారిందని, 2023- 24 నాటికి ఇది 6. 1% చేరుకునే అవకాశం ఉందని ఐఎంఎఫ్ తెలిపిందన్నారు. దేశంలో నిరుద్యోగం రోజురోజుకు పెరుగుతుందన్నారు. డిసెంబర్ నాటికి 8.96% గా ఉన్న పట్టణ నిరుద్యోగిత జనవరి నాటికి 10.,09 శాతానికి చేరిందన్నారు. గ్రామీణ నిరుద్యోగిత 7.4% నుంచి 7. 5 శాతానికి చేరిందని చెప్పారు. గ్రామీణ నిరుద్యోగితను పరిష్కరించే ఎంజిఎన్ఆర్ ఇజిఎస్ కు ఏటా రెండు లక్షల కోట్ల కేటాయింపులు పెంచాల్సి ఉండగా... తగ్గిస్తుండడం ఆందోళన కలిగిస్తోందన్నారు. దేశంలో కార్పొరేట్ల ఆస్తులు విచ్చలవిడిగా పెరుగుతుండగా ప్రజల జీవన ప్రమాణాలు నానాటికి దిగజారుతున్నాయని పేర్కొన్నారు. హెడేన్ బర్గ్ పరిశోధన ప్రకారం అదాని గ్రూపు ఆస్తులు విపరీతంగా పెరుగుతున్నాయని, ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ ఈ గ్రూపుకు అప్పగిస్తుండడం వల్లే ఈ పరిస్థితి ఉత్పన్నమవుతుందన్నారు. మొన్నటి బడ్జెట్లో వ్యవసాయ, ఉపాధి హామీ, విద్యారంగం కేటాయింపులు గణనీయంగా తగ్గాయన్నారు. ఎరువుల సబ్సిడీపై కోత విధించారని తెలిపారు. రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్నారని, గవర్నర్లు బిజెపి ఏజెంట్లుగా పనిచేస్తున్నారని అన్నారు. చివరకు న్యాయవ్యవస్థలో సైతం బిజెపి జోక్యం చేసుకోవడంపై మండిపడ్డారు. ప్రజా గర్జన యాత్రలో కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలన్నింటినీ ప్రజలకు వివరిస్తామని తెలిపారు. అన్ని జిల్లాల్లో యాత్రలను విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. యాత్రల్లో భాగంగా నియోజకవర్గ, మండల కేంద్రాల్లో బైక్ ర్యాలీలు, సభలు ఉంటాయని తెలిపారు. ముఖ్యమైన ప్రాంతాల్లో జాతీయ నాయకులు సైతం ఈ సభల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. పార్టీ ఉమ్మడి నాలుగు జిల్లాల సమావేశంలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, మల్లు లక్ష్మి, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, భూపాలపల్లి జిల్లాల కార్యదర్శులు నున్నా నాగేశ్వరరావు, అన్నవరపు కనకయ్య, ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, మల్లు నాగార్జునరెడ్డి, సాదుల శ్రీనివాస్, చక్రపాణి, బండి సాయిలు, పాల్గొన్నారు.




# నిర్దేశిత లక్ష్యాలు సాధించాలి

(మొదటిపేజీ తరువాయి..)

రెఫర్ చేసిన కాటరాక్ట్ చికిత్సలు షెడ్యుల్ చేసుకొని వెంట వెంటనే పూర్తి చేయాలన్నారు. జనరల్ వైద్య విభాగంలో 24 మేజర్, 22 మైనర్, 16 ఆరోగ్యశ్రీ శస్త్ర చికిత్సలు చేశారని, వీటిని పెంచాలని ఆయన తెలిపారు. డెంటల్ విభాగంలో 2 మేజర్, 210 మైనర్ శస్త్ర చికిత్సలు నిర్వహించారని ఆయన అన్నారు. ఆర్థో విభాగంలో 49 మేజర్, 131 మైనర్, 45 ఆరోగ్యశ్రీ శస్త్ర చికిత్సలు జనవరి మాసంలో చేశారని ఆయన తెలిపారు. అదే విధంగా యుఎస్జి లు 2665, ఎక్స్ రే లు 3227, సిటీ స్కాన్ 547, ఇసిజి 2029, ల్యాబ్ పరీక్షలు 38,650 లు చేపట్టినట్లు ఆయన అన్నారు. జనవరి మాసంలో ప్రైమి క్రింద సాధారణ ప్రసవాలు 106, సి సెక్షన్ ప్రసవాలు 123, నాన్ ప్రైమీ లు 109 సాధారణ, 234 సి సెక్షన్ ప్రసవాలు చేశారని కలెక్టర్ తెలిపారు. పెద్ద మొత్తంలో ఖర్చు పెట్టి, డాక్టర్లు, వసతులు కల్పించినట్లు, అందుకనుగుణంగా సేవలు కూడా ఉండాలని ఆయన అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు పేదవారు వస్తారని, వారికి మెరుగైన సేవలు అందించి, ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకం పెంచాలని ఆయన అన్నారు. అంతకుముందు కలెక్టర్ వైద్య కళాశాల ఏర్పాటు పనులను తనిఖీ చేశారు. కళాశాల కొరకు కేటాయించి జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి, జిల్లా పౌర సరఫరాల అధికారి, ఇవిఎం గోడౌన్లలో కళాశాల విభాగాల ఏర్పాటుకు చేస్తున్న మార్పులు పరిశీలించారు. పనులు సమాంతరంగా చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ సంవత్సరం వైద్య కళాశాల కు ఎన్ఎంసి నుండి క్లియరెన్స్ వస్తుందని ఆయన తెలిపారు. 500 పడకలతో మంచి ఆసుపత్రి ఉన్నట్లు, అన్ని మౌళిక సదుపాయాలు ఉన్నట్లు, భవనాలను కళాశాల ఏర్పాటుకు అనుగుణంగా సవరణలు జరుగుతున్నట్లు ఆయన అన్నారు. మార్చి కల్లా పనుల పూర్తికి చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ రాజేశ్వర్ రావు, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు, జిల్లా వైద్యాధికారి డా. బి. మాలతి, ఆర్ఎంఓలు, హెచ్ఓడీలు, వైద్యాధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

(ఖమ్మం-కెరటం న్యూస్) :

అభివృద్ధి పనులు వేగవంతం చేసి, త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం కలెక్టర్ మధిర పట్టణంలో పర్యటించి, వివిధ అభివృద్ధి పనుల పురోగతిని క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన అంబారిపేట ట్యాంక్ బండ్ పనులను తనిఖీ చేశారు. రూ. 570 లక్షలతో చేపట్టిన పనుల్లో వేగం పెంచాలన్నారు. వాకింగ్ ట్రాక్ పనులు జరుగుతున్నట్లు అన్నారు. పిల్లల ఆట పరికరాలు, ప్లాంటేషన్, విద్యుత్ లైట్ల ఏర్పాటు పూర్తి అయినట్లు తెలిపారు. పశువులు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రవేశం వద్ద వున్న టాయిలెట్ బ్లాక్ కు మరమ్మతులు పూర్తి చేయాలన్నారు. అనంతరం రైల్వే బ్రిడ్జి వద్ద ఉన్న పార్కును పరిశీలించారు. పార్కుల నిర్వహణ సమర్థవంతంగా చేపట్టాలన్నారు. అనంతరం సమీకృత మార్కెట్ నిర్మాణ పనులను పరిశీలించారు. రూ. 450 లక్షలతో చేపట్టిన పనులు చివరి దశలో ఉన్నట్లు తెలిపారు. మిగులు పనులు పూర్తి చేసి, ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలన్నారు. వెజ్ మార్కెట్ నిర్మాణ పనులు వేగం చేయాలన్నారు. ఎస్బిఐ వద్ద వీధి వ్యాపారులకు షాపులకు కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. 60 మందికి షాపులకు స్థలం కేటాయించగా, 29 మంది షాపులు ఏర్పాటుచేసినట్లు, మిగతా వారి విషయంలో చర్యలకై అధికారులను ఆదేశించారు. రహదారిపై సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. అనంతరం ఇండోర్ స్టేడియం నిర్మాణ పనులను పరిశీలించారు. స్టోర్ రూమ్, బాలికల, బాలుర టాయిలెట్ బ్లాకులు, ఆఫీస్ గది నిర్మాణం జరుగుతున్నట్లు ఆయన అన్నారు. లోపల కోర్టుల నిర్మాణ పనులు వేగం చేయాలన్నారు. 400 మీటర్ల ట్రాక్ పనులు ప్రారంభించి పూర్తి చేయాలన్నారు. పనులు సమాంతరంగా చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అనంతరం 100 పడకల ఆస్పత్రి నిర్మాణ పనులు తనిఖీ చేశారు. గ్రౌండ్ ఫ్లోర్ స్లాబ్ పనులు పూర్తయినట్లు, ప్లాస్టింగ్ పనులు చేపట్టాలన్నారు. సమావేశ గది నిర్మాణానికి ప్రణాళిక చేయాలన్నారు. పనులు జూన్ మాసాంతానికి పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. మధిర మునిసిపల్ చైర్ పర్సన్ ఎం. లత, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, వైద్య శాఖ ఇఇ ఉమామహేశ్వ రరావు, పీఆర్ ఇఇ కెవికె. శ్రీనివాస్, డిఎస్డీఓ పరంధామ రెడ్డి ఉన్నారు.

# కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

(మొదటిపేజీ తరువాయి..)

వెలుగు శిబిరాన్ని కలెక్టర్, నగర మేయర్ పునుకోల్లు నీరజ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని 55 బృందాలతో చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మంగళవారం నాటికి 1,74,631 మందికి కంటి పరీక్షలు చేసినట్లు ఆయన అన్నారు. పరీక్షల అనంతరం అవసరమైన వారికి 42,428 మందికి రీడింగ్ కళ్ళద్దాలు అందజేసినట్లు, ఇప్పటివరకు 1,806 ప్రిస్క్రిప్షన్ కళ్ళద్దాలు వారి వారి ఇండ్ల వద్ద అందజేసినట్లు, ఇంకనూ 23, 797 మందికి ప్రిస్క్రిప్షన్ కళ్ళద్దాలు పంపిణీ చేయాల్సివున్నదని ఆయన తెలిపారు. జిల్లాలో 109 గ్రామ పంచాయతీలు, 28 వార్డుల్లో కార్యక్రమం పూర్తి చేసినట్లు, 43 గ్రామ పంచాయతీల్లో, 13 వార్డుల్లో కార్యక్రమం కొనసాగుతున్నట్లు ఆయన అన్నారు. కంటి పరీక్షలకు రావాల్సిందిగా ఆహ్వాన పత్రికలు పంపిణీ చేసినట్లు, పారిశుద్ధ్య ఆటోలు, వాహనాల ద్వారా విస్తృత ప్రచారం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ పరీక్షలు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, జిల్లా వైద్యాధికారి డా. బి. మాలతి, స్థానిక కార్పొరేటర్ రుద్రగాని శ్రీదేవి, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.



# క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన మేయర్

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

మన ప్రియతమ మంత్రివర్యులు పువ్వాడ అజయ్ కుమార్ ఆశీస్సులతో గెలిచిన 45వ డివిజన్ కార్పొరేటర్ బుడిగం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పెవిలియన్ గ్రౌండ్ లో జరుగు జిల్లా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంబోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇచ్చేసిన ఖమ్మం నగర పాలక సంస్థ మేయర్ పూలకొల్లు నీరజ, డిప్యూటి మేయర్ ఫాతిమ జోహారా, అభి ఫౌండేషన్ కర్త తూము అభి గారు ఆటగాళ్ళ కు టీ షర్ట్ లను స్పాన్సర్ చేసినా వారి చేతుల మీదగా ప్రారంబోత్సవం చేయటం జరిగినది. ఈ కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షులు జక్కుల లక్ష్మయ్య తెరాస నాయకులు జక్కుల వెంకట రమణ,డివిజన్ అధ్యక్షులు గుమ్మడి వెల్లి శ్రీనివాసరావు గారు, కార్యదర్శి వల్లూరి విజయ్ , యూత్ లీడర్ మీన మహేష్ ఆదినారాయణ, దామోదర్ రెడ్డి గారు, ఎక్బాల్, చంద్రకాంత్,యాకూబ్, గుప్తా,కృష్ణ ,మొగిలి నాగేశ్వరావు, క్రికెట్ టోర్నమెంట్ ఆటగాళ్ళు 44వ, 45వ డివిజన్ నాయకులు ప్రజలూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతంగా జరిగినది.



# 42 సంవత్సరాల నుంచి నేతాజీ యువజన సంఘం వారు క్రీడలు నిర్వహించడం చాలా గొప్ప విషయం

**నేరడలో జరిగిన కబడ్డీ పోటీలో బహుమతి ప్రధానం కార్యక్రమంలో ఖమ్మం అడిషనల్ డిసిపి సుభాష్ చంద్రబోస్**

**చింతకాని, కెరటం న్యూస్**

చింతకాని మండలం నేరడ గ్రామంలో మహాశివరాత్రి జాతర సందర్భంగా జరిగిన తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల స్థాయి కబడ్డీ పోటీలో 55 టీములు పాల్గొన్నాయి గెలుపొందిన క్రీడాకాలకు బహుమతి ప్రధానం కార్యక్రమాన్నికి అడిషనల్ డిసిపి సుభాష్ చంద్రబోస్ పాల్గొన్నారు ఆయన మాట్లాడుతూ ఈ గ్రామంలో గత 42 సంవత్సరాల నుంచి ఈ నేతాజీ యువజన సంఘం వారు క్రీడలు నిర్వహించడం చాలా గొప్పగా భావించాలి గతంలో నేను ఇక్కడ పని చేసినప్పుడు గ్రామములో స్థానిక పరిస్థితులు వల్ల ఆటల పోటీ నిర్వహించకుండా ఆపాలనుకున్నప్పుడు నేను గ్రామానికి వచ్చి అన్ని రాజకీయ పార్టీలు కూర్చోబెట్టి ఈ క్రీడల్ని ఎప్పుడూ నిరంతరం కొనసాగించాలని నేతాజీ యువజన సంఘం వారిని కూడా పిలిచి మీరు శివుడి ఆశీస్సులుతో ఎప్పుడూ ఆటలు కొనసాగించాలని కోరాను ఇప్పటికీ 42 సంవత్సరాల పూర్తి చేసుకుంది సందర్భంగా ఇది 100 సంవత్సరాలు పూర్తి చేస్తారని ఆశిస్తున్నాను శ్రీరాములు వారి కుమారులు ఈ కార్యక్రమన్ని ఎప్పుడు కొనసాగించాలని ఆయన కోరారు. మొదటి





బహుమతి భద్రాద్రి కొత్తగూడెం 40,000 రెండో బహుమతి శీలం రామిరెడ్డి మెమోరియల్ ఖమ్మం 30,000 రూ.మూడో బహుమతి నేతాజీ యువజన సంఘం నేరడ 25,000 రూ.నాలుగో బహుమతి చెరువు మాదారం 20,000 రూ. ఐదవ బహుమతి తనికెళ్ల 15,000 రూ.ఆరో బహుమతి కాలనీ నాచారం 10,000 రూ.ఏడవ బహుమతి అడవిమద్దులపల్లి 5,000 రూ.ఎనిమిది బహుమతి కోమట్లగూడెం 4,000 రూ.తొమ్మిదివ బహుమతి తాటిపాముల 3,000 రూ. ప్రైజ్ మనీతో పాటు సీల్డ్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సబాధ్యక్షులు నేతాజీ యువజన సంఘం వ్యవస్థాపకులు దూసరి శ్రీరాములు వైరా సీఐ టి సురేష్ స్థానిక ఎస్సై పొదిల వెంకన్న యూత్ అధ్యక్షుడు దూసరి నేతాజీ గ్రామ ఉప సర్పంచ్ దూసరి గోపాలరావు పెరిక ప్రభాకర్ షేక్ దస్తగిరి మట్టా రవి గోగుల ఆది గోగుల వెంకట్రారావు చిర్రా వెంకట్రావు మట్టా వెంకట్రారావు మట్టా సాగర్ గోగుల తిరపతిరావు కాట్రాల మహేష్ బండి వెంకటేశ్వర్లు బండి విజయ షేక్ నాగుల షేక్ సలాం షేక్ సుల్తాన్ పరికపల్లి శ్రీకాంత్ అన్నపురెడ్డి గురవయ్య అన్నపురెడ్డి పుల్లయ్య మట్టా వినయ్ మట్టా రాంబాబు మట్టా సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# సాయన్నని అవమానించిన కె.సి.ఆర్

**బుర్ర ఉపేంద్ర సాహు, బి.ఎస్.పి. ఖమ్మం జిల్లా నాయకులు**

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

కాంటోన్మెంట్ ఎం.ఎల్.ఏ. సాయన్న అనారోగ్య కారణాలతో మరణిస్తే ఆయన పార్థివ దేహానికి అంతిమ సంస్కారం విషయంలో ముఖ్యమంత్రి కే. సి. ఆర్. సాయన్నన్ని అవమానించారని బి.ఎస్.పి. ఖమ్మం జిల్లా నాయకులు బుర్ర ఉపేంద్ర సాహు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ 5 సార్లు శాసనసభ్యునిగా ఎన్నికైన సాయన్న అధికార పార్టీలో ఉన్నప్పటికీ కూడా ప్రభుత్వం అధికార లంచనాలతో అంత్యక్రియలు జరుపకుండా, స్మశానంలో తీవ్ర అవమానానికి గురించేసిందని, ఈ రాష్టానికి సంబంధం లేని వ్యక్తులకు, సినీ



ప్రముఖులకు అధికార లాంచనాలతో అంత్యక్రియలు జరిపిన ప్రభుత్వం, సాయన్న విషయంలో మాత్రం కులవివక్ష చూపించిందని ఈ రాష్ట్రంలో చివరికి అంతిమ సంస్కారాల్లో కూడా కులవివక్ష జరగడం సిగ్గుచేటని, తెలంగాణాలో సామాజిక న్యాయం తెస్తానన్న కే.సి.ఆర్, దళితుడే తొలి ముఖ్యమంత్రి అన్న కే. సి. ఆర్. ఇవ్వాళ ఎస్. సి. ల పట్ల,ఎస్. సి. ప్రజా ప్రతినిధుల పట్ల అవలంభిస్తున్న వైఖరిని చూసైనా ఆధిపత్య కుల పార్టీ లలో పనిచేస్తున్న బహుజన కులాల నాయకులు బయటకు వచ్చి ఆత్మగౌరవంతో బహుజన రాజ్యాధికారం లో పాలుపంచుకోవాలని తెలియ జేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి మిరియాల నాగరాజు, జిల్లా నాయకులు పల్లెపోగు విజయ్, మేళ్లచెర్వు సుభాష్ చంద్రబోస్ పాల్గొన్నారు.

# ఛలో ఢిల్లీని జయప్రదం చేయండి : టీఎస్ యుటిఎఫ్

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి ,పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని జాతీయ విద్యా విధానాన్ని రద్దుచేసి, శాస్త్రీయ విద్యా విధానాన్ని రూపొందించి అమలు చేయాలని కోరుతూ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ టి ఎఫ్ ఐ) అఖిల భారత పిలుపుమేరకు చలో ఢిల్లీ కార్యక్రమం ఈనెల 24వ తేదీన నిర్వహిస్తున్నామని, ఆరోజు పార్లమెంట్ దగ్గరలోని జంతర్ మంతర్ వద్ద నిరసన ప్రదర్శన, ధర్నా నిర్వహించడం జరుగుతుందని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ ఒక ప్రకటనలో తెలియజేసింది. ఈ సందర్భంగా బుధవారం నాడు టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చావా.దుర్గాభవాని, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్య దర్శులు జివి. నాగమల్లేశ్వరరావు, పారుపల్లి. నాగేశ్వరరావు ఒక ప్రకటన విడుదల చేస్తూ ఉద్యోగ, ఉపాధ్యాయు సామాజిక భద్రతకు పెనుముప్పుగా పరిణమించిన సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని కేంద్ర ,రాష్ట ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. పసి పిల్లల మెదళ్లను కలుషితం చేసే జాతీయ విద్యా విధానాన్ని రద్దుచేసి, లౌకిక ప్రజాస్వామ్య విలువలతో కూడిన, రాజ్యాంగ లక్ష్యాలకు అనుగుణమైన విద్యా విధానాన్ని రూపొందించాలని, కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి 10 శాతం , జిడిపిలో ఆరు శాతం నిధులు కేటాయించాలని, కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని ,శాశ్వత నియామకాలు చేపట్టాలని కోరుతూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఈ నెల 24వ తేదీన నిరసన ప్రదర్శన, ధర్నా నిర్వహిస్తున్నామని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

# అబ్దుల్ కలాం ఆజాద్‌కు ఘన నివాళులు




**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో, భారతదేశ మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి బహుముఖ ప్రజ్ఞాశాలి, స్వాతంత్ర సమరయోధులు, భారతరత్న, స్వర్గీయ అబుల్ కలాం ఆజాద్ 65వ వర్ధంతి, సందర్భంగా ఖమ్మం నగరం 40వ,డివిజన్, తుమ్మల గడ్డ మసీద్ ప్రాంతంలో, ఘన నివాళులర్పించి, అనంతరం, బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ, ఐక్యవేదిక కన్వీనర్ గుంతెటి వీరభద్రం, కో కన్వీనర్లు షేక్ అబ్దుల్ రహమాన్, బానోత్ బద్రునాయక్,మాట్లాడుతూ, మౌలానా అబుల్ కలాం ఆజాద్, భారతదేశ స్వతంత్ర పోరాటంలో, అత్యంత ప్రభావంతమైన స్వాతంత్ర ఉద్యమకారులలో ఒకరు, అతను ప్రముఖ రచయిత, కవి మరియు పాత్రికేయుడు కూడా, అబుల్ కలాం ఆజాద్ గారు తొలి విద్యామంత్రి, మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారి కి1992లో భారత దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న లభించింది, అని ఐక్యవేదిక నాయకులు,కొనియాడారు, ఈ కార్యక్రమంలో, ఆర్పిఐ పార్టీ ఖమ్మం నల్గొండ జిల్లాల ఇన్చార్జి, నకరికంటి సంజీవరావు,ఐక్యవేదిక నాయకులు, పెరుగు వెంకటరమణ యాదవ్, లంబాడీ హక్కుల పోరాట సమితి నాయకులు రవిచంద్ర చౌహన్, మరియు, బహుజనవాదులు, షేక్ సైదా, షేక్ యాకూబ్, దూలం నాగేశ్వరరావు, మూలగుండ్ల గురువయ్య, షేక్ మహమూద్, షేక్ అలీ, ఎండి మహమ్మద్ అలీ, షేక్ అఫ్సర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రుపాలెం మండలంలో పర్యటించిన జడ్పీ చైర్మన్ కమల్ రాజు

**ఎర్రుపాలెం, కెరటం న్యూస్**

ఎర్రుపాలెం మండలం లో వివిధ కార్యక్రమాలలో పాల్గొన్న ఖమ్మం జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు మధిర వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చిత్తూరు నాగేశ్వరావు మధిర వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ మండల ఎంపీపీ దేవరకొండ శిరీష మండల పార్టీ అధ్యక్షులు పంబి సాంబశివరావు కార్యదర్శి యన్నం శ్రీనివాస్ రెడ్డి మొదటగా మామునూరు గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ జిల్లా నాయకులు శీలం నరసింహారావు కుమారుని వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించినారు. అనంతరం వెంకటాపురం సత్యనారాయణపురం గ్రామ రైతులు కరెంటు విషయంలో చైర్మన్ గారి దృష్టికి తీసుకురాగా సంబంధిత ఏఈతో మాట్లాడి కరెంటు సమస్యకుపరిష్కారానికి కృషి చేసినారు ఆ గ్రామాలకు సంబంధించిన రైతులు గౌరవ చైర్మన్ కి ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేసినారు అనంతరం మీనవోలు గ్రామ పంచాయతీ సర్పంచ్ వేమిరెడ్డి అనురాధ శ్రీనివాసరెడ్డి కుమార్తె పూలు పండ్లు (రిసెప్షన్ ) కార్యక్రమానికి హాజరై వధూవరులను ఆశీర్వదించినారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సురనేని రామకోటేశ్వర రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ వేంరెడ్డి బాల రాఘవ రెడ్డి శకుని వీడు సర్పంచి ఎర్రమల భాస్కర్ రెడ్డి ఎర్రుపాలెం సర్పంచ్ మొగిలి అప్పారావు,



రేమటిచర్ల సర్పంచ్ చెన్నం పురుషోత్తమ రాజు బుచ్చిరెడ్డిపాలెం సర్పంచ్ ఎర్రమల రేణుక శ్రీనివాస్ రెడ్డి భీమవరం ఎంపీటీసీ సంక్రాంతి కృష్ణారావు పెద్ద గోపవరం ఎంపీటీసీ సగ్గుర్తి కిషోర్ బాబు గారు ఎర్రుపాలెం సొసైటీ చైర్మన్ ముల్పురి శ్రీనివాసరావు రైతు సమన్వయ సమితి జిల్లా కమిటీ సభ్యురాలుసుజాత గారు మీనవోలు సొసైటీ చైర్మన్ కుడుముల మధుసూదన్ రెడ్డి మండల యువజన అధ్యక్షులు కొండెపాటి సాంబశివరావు మండల విద్యార్థి సంఘం నాయకులు మగినం పౌలు రాజు గారు భీమవరం గ్రామ శాఖ మందడపు చినబాబు గారు శకుని వీడు మాజీ సర్పంచ్ కామిశెట్టి పవన్ కుమార్ సత్యనారాయణపురం గ్రామ శాఖ అధ్యక్షులు సింహాద్రి వెంకటేశ్వరరావు వెంకటాపురం గ్రామ శాఖ అధ్యక్షులు కృష్ణారెడ్డి



మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఇనపనూరి భాస్కర్ మార్కెట్ మాజీ డైరెక్టర్ షేక్ హుస్సేన్ మండల కమిటీ సభ్యులు దేవరకొండ రవి గారు బడిగెల్ల ప్రకాష్ గొల్లపూడి యాకోబు, మారబోతుల వెంకన్న శీలం చిన వెంకటేశ్వర్లు గారు ఎర్రుపాలెం గ్రామ శాఖ కార్యదర్శి షేక్ హుస్సేన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# సిపిఐ (ఎంఎల్) ప్రజా పంథా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరణ



**రఘునాథ పాలెం, కెరటం న్యూస్**

సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా రఘునాధపాలెం మండలం రాంక్యాతండా గ్రామంలో పార్టీ జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా లిసిపిఐ ఎంఎల్ ప్రజాపంథా ఖమ్మం డివిజన్ నాయకులు కేలోతు లక్ష్మణ్,ధారావత్ లక్ష్మణ్ లు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు విప్లహోద్యమం ఆరంభమై 103 ఏళ్ల కాలమైందని శతాబ్ది ఉత్సవాలను నిర్వహించుకున్నామని, నూరేళ్ల కమ్యూనిస్టు ఉద్యమం అర్ధ శతాబ్దపు నక్సల్బరి ఉద్యమం ఎన్నో పోరాటాలకు నేలవైందని ఎన్నో త్యాగాలకు ఆలవాలమైందని సోషలిస్టు సమాజ స్వప్నం నెరవేరాలని దోపిడి సమాజం పోవాలని మనిషి మనిషిగా సగర్వంగా పీడన లేకుండా బతకాలని జరిగిన ఉద్యమంలో వేలాదిమంది తమ అమూల్యమైన ప్రాణాలు అర్పించారని ఎర్రజెండా నీడలో ముందుకు నడిచారని ఇవాళ మొత్తం వందేళ్ల కమ్యూనిస్టు విప్లవ ఉద్యమాన్ని సొంతం చేసుకుని ఆత్మవలోకనం చేసుకోవాలని ఈ కాలంలో సమాజంలో వచ్చిన మార్పులను శాస్త్రీయంగా పరిశీలించాల్సిన అవసరం ఉందని పెట్టుబడి పరిణామాన్ని వ్యవసాయరంగా ఆధునికరణను గ్లోబలీకరణలో పెట్టుబడి దాని దోపిడి రూపాలు సమాజ జీవితంలోని అన్ని రూపాలను చుట్టేస్తున్న స్థితిని కమ్యూనిస్టు విప్లవకారులుగా సరిగా అర్థం చేసుకోవాలని అంచన వేయాలని ఈ స్థితిలో సిపిఎంఎల్ ప్రజా పంపంథా వ్యవసాయ రంగంలో పెట్టుబడిదారీ విధానం అమలవుతుందని ఈనాడు మార్కెట్ కోసమే ఉత్పత్తి జరుగుతుందని సమాజం పెట్టుబడిదారి సమాజంగా మారిందని భూస్వామ్యానికి కాలం చెల్లిందనే విధానంతో ప్రజాపంథా తగిన కర్తవ్యాలను రూపొందించుకుందని మారిన పరిస్థితికి తగ్గట్లుగా మార్క్సిజాన్ని అనువవించుకుని మార్క్సిజం,నేలినిజం మావో ఆలోచన విధానంతో ప్రజా పంపంథా వెలుగులో నూతన ప్రజాతంత్ర విప్లవ సాధన కోసం నిజమైన విప్లహోద్యమ నిర్మాణానికి కృషి చేస్తుందని ప్రజా ఉద్యమాలు వర్గ పోరాటాల వెల్లువలతోనే అంతిమంగా సాయుధ పోరాటం ద్వారానే ఈ వ్యవస్థను మార్చుటకు ప్రతి ఒక్కరు చైతన్యంతో కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కేళోత్ పాపారావు, జాటోత్ ప్రేమ్ సింగ్, కేళోత్ వెంకన్న కేళోతు జార్జి, ఇస్లావత్ రమేష్, గుగులోత్ లచ్చు,కేళోత్ సక్రు, భజన్, రవి, లక్క, మోహన్,శివలాల్ తదితరులు పాల్గొన్నారు.

# భగత్‌సింగ్ పరిపూర్ణ కమ్యూనిస్టు

## ఖమ్మం సుందరయ్య భవనంలో జరిగిన రెడ్ బుక్స్‌డే కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

భగత్‌సింగ్ గొప్ప దేశభక్తుడే కాకుండా పరిణితి చెందిన కమ్యూనిస్టు అని సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు చెప్పారు. చనిపోవడమే త్యాగం కాదన్నారు. పాలకుల నిర్బంధం ఉన్నా ప్రజల కోసం పనిచేయడమే విప్లవకారులకు పెద్ద సవాల్ అనీ, అదే గొప్ప త్యాగమనీ ఆయన వ్యాఖ్యానించారు. ప్రతికూల పరిస్థితుల్లోనూ కమ్యూనిస్టు పార్టీని నిర్మించాలనీ, ఆ సిద్ధాంతానికి చివరిదాకా కట్టుబడి ఉండాలనీ చెప్పారు. రెడ్ బుక్స్ డే సందర్భంగా ఖమ్మంలోని సుందరయ్య భవనంలో కేంద్రంలో 'భారత విప్లవ కెరటం భగత్‌సింగ్' పుస్తక సామూహిక పఠన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నున్నా మాట్లాడుతూ ప్రపంచ మానవాళి విముక్తి కోసం మార్క్స్-ఎంగెల్స్ రచించిన కమ్యూనిస్టు మ్యానిఫెస్టో గ్రంథాన్ని గతేడాది పఠించామన్నారు. ఈ ఏడాది భగత్‌సింగ్ పుస్తకాన్ని చదువుతున్నామని చెప్పారు. హింసద్వారానైనా బ్రిటీష్ వారిని పారదోలాలంటూ భగత్‌సింగ్ భావించారని వివరించారు. పార్లమెంటు మీద బాంబు వేసిన ఘటనలో 1931, మార్చి 23న అతిచిన్న వయస్సులో ఉరికంబం ఎక్కిన గొప్ప దేశభక్తుడు ఆయన అని చెప్పారు. 1925లో కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించిందని గుర్తు చేశారు. భారతదేశంలో మార్క్సిజం పట్ల పూర్తిస్థాయి అవగాహన లేని కాలంలో పరిపూర్ణ కమ్యూనిస్టుగా భగత్‌సింగ్ పరిణతి చెందారని అన్నారు. అయితే ప్రగతిశీల భావాలున్న బుద్ధుడు, అంబేద్కర్, సుభాష్ చంద్రబోస్ వంటి వారిని కమ్యూనిస్టులు సొంతం చేసుకోలేదని వివరించారు. మనువాదాన్ని తీవ్రంగా వ్యతిరేకించి పోరాడిన అంబేద్కర్‌ను బీజేపీ సొంతం చేసుకుంటున్నదని చెప్పారు. అభ్యుదయ భావాలను ఒడిసి పట్టుకోవాలనీ, అలాంటి వారిని కమ్యూనిస్టు పార్టీ సొంతం చేసుకోవాలని కోరారు. దోపిడీని, అన్యాయాన్ని ఎదిరించడం, సమాజాన్ని మార్చడమే విప్లవమని వివరించారు. సమసమాజంగా మార్చడం విప్లవ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సి భారవి, నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, యర్రా శ్రీకాంత్, వై విక్రమ్, భండారు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పువ్వాడ క్యాంప్ కార్యాలయంలో ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ వర్ధంతి




**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

స్వతంత్ర సమరయోధులు, భారత ప్రభుత్వ తొలి విద్యా శాఖ మంత్రివర్యులు, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ వర్ధంతి సందర్భంగా వీడీఓస్ కాలనీ లోని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ క్యాంపు కార్యాలయంలో ఘన నివాళు ర్పించారు. ఈ కార్యక్రమంలో మేయర్ నీరజ, సుడా చైర్మన్ విజయ్ కుమార్, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా గారు, మంత్రి పీఏ రవికిరణ్, జిల్లా మైనార్టీ అధ్యక్షులు తాజుద్దీన్, నగర %దీ=ా% పార్టీ ప్రధాన కార్యథర్శి యం.డి ఇషాక్ ,కార్పొరేటర్లు మక్బూల్ జ్యోతి రెడ్డి, సిటీ సెంట్రల్ లైబ్రరీ చైర్మన్ ఆశ్రిఫ్, నగర బీఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యథర్శి షేక్. షకీనా ,నగర మైనారిటీ అధ్యక్షులు యం.డి.షమ్ముషుద్దిన్ ,నగర %ాజ% సెల్ అధ్యక్షులు తగర బాస్కర్ ,నగర మహిళా విభాగం అధ్యక్షురాలు తన్నీరు శోభారాణి ,నగర షాదిఖాన డైరెక్టర్లు సలీం అహ్మద్ ,ముజాహిద్ ,నగర మైనారిటీ నాయకులు తాజుద్దిన్ సమీ ,వలి ,మున్నా ,ఆసిఫ్ , హెచ్ ప్రసాద్ ,తారామరియు మైనారిటీ నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యాంగేజ్ మెంట్ వేడుకకు హాజరై నూతన వధువు, వరులను ఆశీర్వాదించి, శుభాకాంక్షలు తెలిపిన: ఎమ్మెల్యే సండ్ర

**తల్లాడ, కెరటం న్యూస్**

తల్లాడ మండలం గోపాలపేట గ్రామానికి చెందిన నున్న. చిన్న తిరుమల రావు - క్రిష్ణమ్మ దంపతుల ద్వితీయ కుమారుడు నున్న. రాకేష్ - పవని నూతన వధువు వరులను ఎమ్మెల్యే సండ్ర. వెంకట వీరయ్య తల్లాడ మండలం కొత్త వెంకటగిరి గ్రామం లో అమ్మాయి ఇంటి వద్ద జరిగే కార్యక్రమం కు హాజరై వధువు వరులను,ఆశీర్వాదించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ రాయల. శేషగిరి రావు,



వైరా వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ దూపాటి. భద్ర రాజు,కల్లూరు మండల బి. ఆర్. యస్ పార్టీ అధ్యక్షులు పాలెపు. రామారావు,జోనల్ చైర్మన్ కేతినేని. చలపతిరావు, ఉపసర్పంచ్ దిరిసాల. నరేష్, బిల్లుపాడు గ్రామ అధ్యక్షులు ఇంజం. క్రిష్ణర్జున్, కొత్త వెంకటగిరి సర్పంచ్ సంతోషం, రవి, కొత్త వెంకట గిరి బి. ఆర్. యస్ గ్రామ నాయకులు మల్లెల. గోపాల రావు, తదితరులు పాల్గొన్నారు

# ప్రపంచ కబాడ్డీ పోటీలకు ఎంపికైన చౌప్పకట్లపాలెం గ్రామ విద్యార్థిని

### ప్రపంచ కబాడ్డీ పోటీలకు ఎంపికైన మట్టిలో మాణిక్యానికి శుభాకాంక్షలు తెలియజేస్తున్న గ్రామస్తులు

వనం నాగయ్య, కెరటం న్యూస్

మధిర నియోజకవర్గం ఎర్రుపాలెం మండలం చౌప్పకట్ల పాలెం గ్రామానికి చెందిన యనమల శ్రీనివాసరెడ్డి విజయనిర్మల దంపతుల కుమార్తె యజ్ఞతా రెడ్డి ప్రపంచ కబాడ్డీ పోటీలలో పాల్గొనేందుకు ఎంపికయ్యారు. చిన్నతనం నుండి కబాడ్డీపై ఆసక్తి ఉన్న యజ్ఞతారెడ్డి ఒకటి నుండి 8 తరగతి వరకు బనిగండ్లపాడు పాఠశాల నందు విద్యను విద్యను అభ్యసిస్తూనే వాళ్ళ కబాడ్డీ పోటీలలో పాల్గొంది. అనంతరం గురుకుల పాఠశాల కల్లూరు నందు 9 10 తరగతులు చదువుతున్న సమయంలో వరంగల్ ఖమ్మం పరకాలలో జిల్లా రాష్ట్ర స్థాయి కబాడ్డీల్లో పాల్గొని అవార్డులను సాధించింది. ఇంటర్ సుశీల కాలేజీలు నందు పూర్తి చేసిన అనంతరం మల్లారెడ్డి ఉమెన్స్ కాలేజీ హైదరాబాద్ నందు బీటెక్ ఫస్ట్ ఇయర్ చదువుతున్న యజ్ఞతా రెడ్డి ఈనెల 16 నుండి సోమవారం వరకు నిర్వహించిన ఇండో-



నేపాల్ కబడ్డీ పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభను కనబరిచిన యజ్ఞతా రెడ్డి టిఏఎఫ్ఐఎస్ఏ ప్రపంచ కబాడ్డీ పోటీలకు భారత జట్టు నుండి ఎంపికైనట్లు వారి తల్లిదండ్రులు తెలియజేశారు. పల్లె నుండి ప్రపంచ స్థాయి క్రీడాకారిణిగా ఎదిగిన యజ్ఞతారెడ్డి కి పలువురు అభినందనలు తెలియజేస్తున్నారు. మధిర నియోజకవర్గం ఎర్రుపాలెం మండలం చౌప్పకట్లపాలెం గ్రామం నుండి ప్రపంచ స్థాయి క్రీడాకారునిగా స్థానం సంపాదించుకున్న యజ్ఞతా రెడ్డికి పలువురు రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు అభినందనలు తెలియజేస్తున్నారు.



# ప్రజాపంథా వెలుగులో నిజమైన విప్లవోద్యమాన్ని నిర్మిద్దాం

**ప్రత్యాన్మయ్య విప్లవ రాజకీయాల వారధిగా ప్రజాపంథా పార్టీ కొనసాగుతుంది**
**ప్రజా ఉద్యమాల, వర్గం పోరాటల వెల్లువలో అంతిమంగా సాయుధ పోరాటంతోనే ఈ వ్యవస్థను మార్చాలి**
**ప్రజాపంథా పార్టీ చర్ల**



చర్ల, కెరటం న్యూస్

చర్ల మండల లోని ప్రజాపందా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను యంతో ఘనంగా 8 గ్రామాల లో నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రాజయ్యానగర్ లో జరిగే ఈ కార్యక్రమం కు హాజరైన పార్టీ చర్ల మండల కార్యదర్శి కొండా చరణ్ పార్టీ జెండాను ఆవిష్కరణ చేశారు. అనంతరం కొండా చరణ్ మాట్లాడుతూ చర్ల మండలంలో ఈరోజు 8 గ్రామాలలోనీ 8 పార్టీ శాఖలలో పార్టీ ఆవిర్భావ సభలు యంతో ఘనంగా నిర్వహిస్తున్నా మని అన్నారు. ప్రజాపందా వెలుగులో ప్రత్యన్మయ్య విప్లవ రాజకీయాలను నడపడం నిజమైన విప్లవోద్యమాన్ని నిర్మించాడమే పార్టీ లక్ష్యమని వ్యవసాయరంగంలో పెట్టుబదీదారి విధానం అమలు అవుతుందని మార్కెట్ కోసమే ఉత్పత్తి జరుగుతుందని సమాజం పెట్టుబడిదారి సమాజంగా మారిందని, అర్ధభూస్వామ్యనికి కాలం చెల్లిందని అన్నారు. సిద్ధాంతం ముసుగులో అవలంబిస్తున్న జడత్వ విధానాలను విస్మరించాలని మారిన పరిస్థితులకు అనుగుణంగా కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని సమాజానికి అన్వఇంప చెయ్యాలని సార్వత్రిక సమ్మెలు పెద్ద ప్రజా ఉద్యమాలు వర్గ పోరాటాలు నిర్వహించడం ఆ వెల్లువతోనే అంతిమంగా సాయుధాపోరాటం ద్వారానే అంతిమంగా వ్యవస్థని మార్చాలి అని అన్నారు. దానికోసం ప్రజలు అంతా ప్రజాపందా వెలుగులో కలిసివచ్చి పని చెయ్యాలని వందేల్లా కమ్యూనిస్టు ఉద్యమ త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలని తద్వారా నిజమైన విప్లవోద్యమాని నిర్మించాలని అన్నారు. ఈ ప్రాంత ప్రజల సమస్యల పరిస్కారం కోసం cpiml ప్రజాపంధ పార్టీ నిరంతరం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందని కార్మిక వర్గానికి అండగా వుంటూ కార్మిక రాజ్యం స్థాపనకు కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో cpiml ప్రజాపంధ పార్టీ మండలానాయకులు రేగా ఆంద్రయ్య పార్టీ నాయకులు రాజు, వీరయ్య, ఆడమయ్య, జోగాయ్య, నరేష్, పోతురాజు, నీలవేణి, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు..

# పొంగులేటి పర్యటన



ఖమ్మం, కెరటం న్యూస్

ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం నగరంలో బుధవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా వినోద మహల్ రోడ్లోని 7డేస్ అకాడమీ స్టడీ హాల్ ను ప్రారంభించారు. ఎస్.ఆర్ కన్వెన్షన్ లో జరిగిన ఓ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి పట్టు వస్త్రాలను కానుకగా అందించారు. అదేవిధంగా రెడ్డి సంఘం నాయకులు దగ్గుల మాధవ రెడ్డి భార్య ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి హాజరైయ్యారు. ఆమె చిత్రపటానికి పూలు వేసి నివాళ్లర్పించారు. పలు ప్రయివేటు కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట కొణిజర్ల ఎంపీపీ గోసు మధు, కార్పొరేటర్ మలీదు జగన్, మైనారిటీ నాయకులు ఇమామ్ భాయ్, చింతమళ్ల గురుమూర్తి, మియాభాయ్, చల్లా రామకృష్ణారెడ్డి, బోడా శ్రావణ్, అజ్మీరా అశోక్ నాయక్, మొగిలిచర్ల సైదులు, తోట ప్రసాద్, రాయల పుల్లయ్య, అప్పన పిచ్చన్న, గుండ్ల కోటేశ్వరరావు, జాన్ పాషా (గన్), యువనేత గోపి, కుర్రా సతీష్ కుమార్, ఆటో రాంప్రసాద్, గునగంటి రమేష్ తదితరులు ఉన్నారు.

**జూలూరుపాడు మండలంలో..**



ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి జూలూరుపాడు మండలంలో బుధవారం పర్య టించారు. పర్యటనలో భాగంగా మండలంలోని యల్లంకి గార్డెన్స్, ఆర్.కె గార్డెన్స్ లలో జరిగిన వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి పట్టువస్త్రాలను కానుకగా అందించారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, విజయబాయి, ధరావత్ రాంబాబు, ఎంపీటీసీ మధుసూధన్, లేళ్ల గోపాల్ రెడ్డి, లాలు నాయక్, నరేష్, నర్సింహారావు, పుల్లారావు, కృష్ణయ్య, నాగరాజు, శ్రీను, గుగులోత్ రమేష్, శివకుమార్, సత్యనారాయణ, అమ్రు తదితరులు ఉన్నారు.

**చంద్రుగొండ మండలంలో..**

ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి చంద్రుగొండ మండలంలో బుధవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా మండలంలోని సీతాయిగూడెంలో జరిగిన ఓ వివాహా వేడుకకు హాజరైయ్యారు. నూతన దంపతులను దీవించి పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు. అయ్యన్నపాలెం గ్రామంలో కొల్లు తిరుపతి రెడ్డి తల్లి దశదిన కర్మలో పాల్గొన్నారు. చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. పలు ప్రయివేటు కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట డీసీసీబీ మాజీ చైర్మన్ మువ్వా విజయబాబు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య, జారె ఆదినారాయణ, ఎంపీపీ పార్వతి, భోజ్యానాయక్, అంకిరెడ్డి క్రిష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ నరకోళ్ల సత్యనారాయణ, చెవుల చందర్ రావు , గాదె లింగయ్య, ఎంపీటీసీ సంగోడి వెంకటకుమారి, సర్పంచ్ లక్ష్మీపతి, నరకోళ్ల అప్పాజీ, నున్నా వెంకటేశ్వర్లు, గుగులోతు రాములు, నెల్లూరి ప్రసాద్, బన్నె రాము, సంగోడి రాఘవులు, బన్నె నాగరాజు తదితరులు ఉన్నారు.

## ప్రజాసమస్యలు పరిష్కరించాలని ఖమ్మం కార్పొరేషన్ కమిషనర్ కు సీపీఐ వినతిపత్రం

ఖమ్మం, కెరటం న్యూస్

ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న ప్రజాసమస్యలను పరిష్కరించాలని కోరుతూ (భారత కన్యూనిస్ట్ పార్టీ) సీపీఐ ఆధ్వర్యంలో బుధవారం కార్పొరేషన్ కార్యాలయం లో ఖమ్మం మునిసిపల్ కమిషనర్ ఆదర్శ్ సురబీ కీ సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు మహమ్మద్ సలాం కమిషనర్ కు ప్రజా సమస్యలను



వివరించారు. ఈ వేసవిలో మంచినీటి ఏర్దడిని నివారించాలని, దోమల బేడధను నీవరించాలని, కుక్కల బేడధను, కోతుల బేడధనుండి ప్రజలను కాపాడాలని ఆ వినతిపత్రం లో పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో సీపీఐ నగర సహాయ కార్యదర్శి యానాలి సాంబశివారెడ్డి, త్రీ టౌన్ కార్యదర్శి నూనె శశిధర్, నగర నాయకులు షేక్ సైదా, షేక్ యాకుబ్, ఎస్.కే. చానా, నల్లగంటి భద్రయ్య, ఎం.డి. రహమాన్, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి తప్పుడు ప్రచారాన్ని మానుకోవాలి : సిపిఐ(ఎం)

నేలకొండపల్లి, కెరటం న్యూస్

బిజెపి నాయకుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి కమ్యూనిస్టులపై చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని మానుకోవాలని లేని యెడల తగిన బుద్ధి చెబుతామని సిపిఐ(ఎం) అనాసాగరం గ్రామ శాఖ కార్యదర్శి బొడ్డు మధు హెచ్చరించారు. బుధవారం అనాసాగరం గ్రామంలో పార్టీ గ్రామ శాఖ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మంగళవారం అనాసాగరంలో బిజెపి కార్నర్ మీటింగ్ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మునుగోడు ఉప ఎన్నికల్లో ఖమ్మం జిల్లా కమ్యూనిస్టులు డబ్బులు తీసుకుని టిఆర్ఎస్



పార్టీకి మద్దతు ఇచ్చారని చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎటువంటి చరిత్ర లేని బిజెపి నాయకులు సిద్ధాంత ప్రాతిపదికన పేదలు, బడుగు బలహీన వర్గాల సమస్యలు పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న కమ్యూనిస్టులను విమర్శించే నైతిక అర్హత వారికి లేదన్నారు. గత పాలేరు ఎన్నికల్లో పోటీ చేసిన కొండపల్లి శ్రీధర్ రెడ్డి డిపాజిట్ కూడా దక్కించుకోలేని స్థితిలో ఓటమిపాలయ్యారన్నారు. నాడు ఎన్నికల ప్రచారం కోసం వచ్చి ఓటమి తర్వాత ముఖం చాటేసిన శ్రీధర్ రెడ్డి నేడు తిరిగి ఎన్నికల సమయానికి గ్రామాలకు వచ్చి పల్లెలను పేదలను నిత్యం అంటిపెట్టుకొని వారి సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తున్న కమ్యూనిస్టులను విమర్శించడం ఆయన అవివేకానికి నిదర్శనం అన్నారు. సమావేశంలో శాఖ సభ్యులు పుల్లారావు, రాజేష్, భరత్, వెంకటేశ్వర్లు, సిద్దు, శ్రీనివాస్, నాగేంద్రబాబు, నాగార్జున పాల్గొన్నారు.

**తెలుగు రాష్ట్రాలలో** ప్రఖ్యాతిగాంచిన ఫ్యాషన్ డిజైనర్, యంగ్ అండ్ డైనమిక్ ఎంట్రపెన్యూర్‌గా పేరుగాంచిన శశి వంగపల్లికి చెందిన 'ముగ్ధ' షాపింగ్ మాల్(పట్టు చీరల షోరూం) నేడు ఖమ్మం గుమ్మంలో అట్టహాసంగా ప్రారంభం కానుంది. తెలుగు సినిమా ప్రపంచంలోని ప్రముఖ నటీమణుల గుండె చప్పుడుగా పేరుగాంచిన, మహిళా లోకం మెచ్చిన పట్టు చీరల అతిపెద్ద ప్రపంచంగా చెపుకునే 'ముగ్ధ' షోరూం 24వ బ్రాంచ్ ఖమ్మం గుమ్మంలో గురువారం అడుగుపెడుతుం డటంతో అతివలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వినూత్నమైన రీతిలో అచ్చం దేవాలయాన్ని తలపించేలా రూపుదిద్దుకున్న ముగ్ధ షాపింగ్ మాల్ ఖమ్మం పట్టణ ప్రజలను మంత్ర ముగ్ధులను చేస్తోంది. శశివంగపల్లి తో పాటుగా ప్రముఖ సినీ నటి హనీరోజ్ నేడు (23-02-2023 గురువారం) ఖమ్మంలో 'ముగ్ధ' షోరూంను ప్రారంభించేందుకు ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్నారు. ఇందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. 23వ బ్రాంచిగా నిజామాబాద్‌లో తన శాఖను విస్తరించిన మరుసటి రోజే 24గంటల్లోనే ఖమ్మం షోరూం ను ప్రారంభించి 'ముగ్ధ' యాజమాన్యం వస్త్ర వ్యాపారంలో తమ దూకుడును పెంచి 'తగ్గేదేలే...' అంటూ తన ప్రస్థానాన్ని ముందుకు తీసుకెళు తున్నారు. పట్టు చీరల వ్యాపారంలో తమదే అగ్రస్థానమని చెప్పకనే చెపుతున్నారు. ఇందుకు సంబంధించిన పూర్తివివరాలు ఈ రోజు కెరటం న్యూస్‌లో..

(ఖమ్మం నుండి వనం నాగయ్య-కెరటం న్యూస్):




# ముగ్ధ మనోహరం

## ఖమ్మంలో మరో అతిపెద్ద వస్త్ర ప్రపంచం

## ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ శశి వంగపల్లికి చెందిన 'ముగ్ధ' షాపింగ్ మాల్ ప్రారంభం నేడే..







### ఖమ్మం గుమ్మంలో నేడే 'ముగ్ధ' షోరూం ప్రారంభం..

ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్, ఎందరో అగ్రశ్రేణి సినీ హీరోయిన్లకు ఫ్యాషన్ డిజైనర్‌గా పేరున్న శశి వంగపల్లికి చెందిన 'ముగ్ధ' షోరూం నేడు ఖమ్మంలో ప్రారంభం కానుంది. దేవాలయన్ని పోలిన భారీ, పటిష్ఠమైన సినీ సెట్టింగ్‌తో రూపుదిద్దుకుని ఇంత వరకూ ఎక్కడా కనీవినీ ఎరుగని రీతిలో చూడముచ్చటగా, భక్తి పారవశ్యంతో అతివల మనసు గెలిచేలా నిర్మాణం పూర్తిచేసుకున్న 'ముగ్ధ' షోరూం



చూరులను కట్టిపడేస్తోంది. దేవాలయం పైన చెక్కిన శిల్పాలున్నట్టుగా వివిధ రకాల ఆకృతులు ఈ షోరూంపై దర్శనమిస్తున్నాయి. షోరూంకు రక్షణగా కాపలాగా ఉన్నట్టుగా రెండు గజరాజులు(ఏనుగులు) అద్భుతమైన రీతిలో శిల్పాలను చెక్కారు. కస్టమర్లు లోపలికి వెళ్లగానే విద్యుత్ దీపాల వెలుగుల్లో ధగధగ మెరుస్తూ దాదాపు పది అడుగుల ఎత్తులో కొలువై ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి అద్భుతమైన విగ్రహం సాక్షాత్కరించేలా షోరూం వినూత్నంగా నిర్మించారు. మహిళాలోకానికి ఒక పక్క భక్తి మరోపక్క వారి మనసు మెచ్చేలా, నచ్చేలా వివిధ రకాల పట్టు చీరలు వివిధ డిజైన్లతో దర్శనమిచ్చేలా షోరూం నిర్వహణ ఏర్పాట్లు చేశారు. వివిధ అంతస్తుల్లో మరెక్కడా లేని విధంగా కండ్లు మిరుమిట్లు గొలిపేలా వివిధ రకాల పట్టు చీరలు తళుకులీనుతున్నాయి. ఒక్క మాటలో చెప్పాలంటే 'ముగ్ధ' షోరూం నిర్మాణమే ఒక అద్భుతమని ఖమ్మం పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు.





## ప్రత్యేక పట్టు చీరల ప్రపంచం 'ముగ్ధ'

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలలో అగ్రశ్రేణి వస్త్ర వ్యాపారాన్ని కలిగిన 'ముగ్ధ' తన 24వ బ్రాంచ్‌ను నేడు ఖమ్మంలో సగర్వంగా ప్రారంభించుకునేందుకు సిద్ధమైంది. ఖమ్మం ప్రజలు మెచ్చేలా అన్ని రకాల వస్త్రాలు అందుబాటులో ఉంచారు. ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ శశి వంగపల్లికి చెందిన 'ముగ్ధ' షోరూంలో అనేక రకాల పట్టుచీరలకు నిలయంగా మారింది. ముఖ్యంగా కంచిపట్టు చీరలు, గద్వాల్ పట్టుచీరలు, లైట్ వెయిట్ పట్టుచీరలు, గద్వాల్ స్పెషల్ పట్టుచీరలు, 'ముగ్ధ'వారి ప్రత్యేక ఫ్యాన్సీ చీరలు, వరలక్ష్మి వ్రతం పట్టుచీరలు, వెరైటీ ఫ్యాన్సీ చీరలు, కాంచీపురం పట్టుచీరలు, పెండి కూతరు ప్రత్యేక పట్టుచీరలు, 'ముగ్ధ'వారి స్పెషల్ చీరలు, వెడ్డింగ్ కలెక్షన్స్ ఇలా చాలా రకాల పట్టు చీరలు ఇక్కడ లభిస్తున్నాయి. పట్టుచీరల ప్రపంచంలో తిరుగులేని అగ్రశ్రేణి షోరూంగా మరింతగా ఎదగాలని కోరుకుందాం...




